# National Education Day Celebrated at Dravidian University

తేది: 11.11.2019

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. సోమవారం వర్శిటీ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ గారి జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వర్శిటీ ఉపకులపతి ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు మాట్లాడుతూ... విద్యావేత్తలు విద్యార్థులలో విచారణ, సృజనాత్మకత, వ్యవస్థాపక, నైతిక మరియు నాయకత్వ స్ఫూర్తిని పెంపొందించాలి మరియు వారికి ఆదర్శంగా నిలవాలన్న ఆజాద్ గారి మాటలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయంలో చదివే ప్రతి ఒక్క విద్యార్థి కనీసం రెండు నుండి మూడు భాషలు నేర్చుకునేందుకు లాంగ్వేజ్ సర్టిఫికేట్ కోర్సులను త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా నాలుగు భాషల్లో భాషా ప్రయోగశాలలను సైతం ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. దీంతో పాటు జపనీస్ భాషా ప్రయోగశాలను సైతం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకుని ద్రావిడ విశ్వవిద్యాలయం నుంచి ఉత్తీర్ణులై బయట సమాజంలో ఈ విశ్వవిద్యాలయానికి ప్రతినిధులుగా పనిచేయాలన్నారు. ఈ విశ్వవిద్యాలయంలో ఉన్న వివిధ వనరులను సక్రమంగా సద్వినియోగం చేసుకుని బయటి విద్యార్థులకంటే మెరుగ్గా రాణించాలని కోరారు.

వర్శిటీ కులసచివులు ఆచార్య టి.అనురాధ గారు మాట్లాడుతూ... ప్రాథమిక విద్య విద్యార్థి జీవితంలో కీలకపాత్ర వహిస్తుందన్నారు. పిల్లలను భయపెట్టకుండా కొట్టకుండా మరియు వారిని ఆకట్టుకుని విద్యాబోధన చేయాల్సిన అవసరం ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందన్నారు. ప్రతి విద్యార్థి ఐదు సంవత్సరాలు వచ్చే వరకు విపరీతమైన జ్ఞాన తృష్ణను కలిగి వుంటాడని, ఆ దశలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

అనంతరం ఎడ్యుకేషన్ విభాగాధిపతి డా.విజయవర్ధిని, డీన్ ఆచార్య జె.వి.సత్యవాణి, డా.యశోద, డా.అరవింద కుమార్‌లతో పాటు పలువురు విద్యార్థినీ విద్యార్థులు ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో ఆచార్య జి.అంబేద్కర్, డా.కేశవమూర్తి, డా.కరీముల్లా, డా.శ్రీప్రియ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




" విద్యావేత్తలు విద్యార్థులలో విచారణ, సృజనాత్మకత, వ్యవస్థాపక,
నైతిక మరియు నాయకత్వ స్ఫూర్తిని పెంపొందించాలి..
మరియు వారికి ఆదర్శంగా నిలవాలి "
- మౌలానా అబుల్ కలాం ఆజాద్
నవంబర్ 11
జాతీయ విద్యా దినోత్సవ
శుభాకాంక్షలు


" విద్యావేత్తలు విద్యార్థులలో విచారణ, సృజనాత్మకత, వ్యవస్థాపక,
నైతిక మరియు నాయకత్వ స్ఫూర్తిని పెంపొందించాలి..
మరియు వారికి ఆదర్శంగా నిలవాలి "
- మౌలానా అబుల్ కలాం అజాద్
నవంబర్ 11
జాతీయ విద్యా దినోత్సవ
శుభాకాంక్షలు

